www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 191 | మంగళవారం | 03 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం:



3

## మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై స్పందించిన డీజీపీ జితేందర్



తొలిఅడుగు, హైదరాబాద్ : ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పలువురు పౌరహక్కుల సంఘం నేతలు ఆరోపిస్తున్నారు. భోజనంలో మత్తు

2

## కాకినాడ పోర్ట్‌కు ఐపీఎస్ అధికారి



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరాబ్ కుమార్ ప్రసాద్ సోమవారం అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విభజన అంశాలపై తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు సమావేశంలో చర్చించిన కీలక అంశాలను సీఎంకు సీఎస్ వివరించారు. అలాగే డీజీపీ ద్వారక తిరమలరావుతోపాటు ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్ చంద్ర లడ్డా భేటీ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించిన కీలక కేసుల్లో పురోగతిపై

2

## సైన్స్ ఫెస్ట్‌లో చంద్రుడి భారీ ప్రతిరూపం



తొలిఅడుగు, గౌహతి: సైన్స్ ఫెస్ట్‌లో చంద్రుడి భారీ ప్రతిరూపాన్ని ఏర్పాటు చేశారు. మూన్ పైకి నాసా పంపిన శాటిలైట్ ద్వారా తీసిన చిత్రాల ఆధారంగా దీనిని రూపొందించారు. ఈ భారీ చంద్రుడి ఆకృతిని ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రశంసించారు. అస్సాం రాజధాని గౌహతిలోని ఐఐటీలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ

2

# ఈ వివాదం కోర్టులో.. తేల్చుకుందాం

- తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై.. సీఎస్‌ల నేతృత్వంలో భేటీ
- విద్యుత్ బకాయిలు, షెడ్యూల్ 9పై రాని పరిష్కారం
- ఉద్యోగుల చేరికకు మరో 45 రోజులు!
- వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ నిధుల వివాదాలు కొలిక్కి
- 15 అంశాలపై సుదీర్ఘ చర్చ.. డ్రగ్స్‌పై సంయుక్త కమిటీ



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నడుమ రూ.861 కోట్ల లేబర్ సెస్ నిధుల పంపకంపై ఏకాభిప్రాయం కుదిరింది. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ నిధుల పంపకాలకు సంబంధించిన వివాదాలపై చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. అలాగే, రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల బదిలీకి మరో 45 రోజుల సమయం ఇవ్వాలని సోమవారం మంగళగిరి (ఏపీ)లోని ఏపీఐఐసీ భవనంలో జరిగిన ఉన్నతస్థాయి అధికారుల కమిటీ భేటీలో నిర్ణయించారు. ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న విభజన సమస్యల పరిష్కారం నిమిత్తం జరిగిన ఈ సమావేశానికి.. ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, తెలంగాణ సీఎస్ శాంతికుమారి అధ్యక్షత వహించారు. మొత్తం రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కావాల్సిన సమస్యలు 15 ఉండగా.. లేబర్ సెస్ పంపకాలు, ఉద్యోగుల బదిలీ గడువు, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ నిధుల పంపకాల వ్యవహారాలు ఈ భేటీలో ఒక కొలిక్కి వచ్చాయి. ఇరు రాష్ట్రాలనూ తీవ్రంగా వేధిస్తున్న డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధం కోసం రెండు రాష్ట్రాల పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులతో జాయింట్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే.. అత్యంత కీలకమైన షెడ్యూల్ 9లోని సంస్థల విభజన, విద్యుత్ బకాయిలపై మాత్రం సయోధ్య కుదరలేదు.

**– ఆ వివాదాలు కొలిక్కి..**

వాణిజ్య పన్నుల శాఖ పరిధిలో ఉండే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ 2014 మే నాటికి రూ.208.24 కోట్లు ఉందని రెండు రాష్ట్రాల అధికారుల సమక్షంలో 2017 జూన్ 6న ఏజీ నిర్ణయించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను డీలర్లవారీగా సర్దుబాటు చేయడానికి ఏపీ సర్కా రు మార్గదర్శకాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కూడా డీలర్లవారీ సర్దుబాటు పూర్తిచేయాలని కోరింది. తెలంగాణ నివేదిక వచ్చాకే ఈ అంశంపై ముందుకెళ్లాలని భేటీలో

2

## దేశం కోసమే మా పోరాటం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశం కోసమే తాము పోరాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ అన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని, కొద్దిమంది తమ వ్యాపార మిత్రులకు సంపదను దోచిపెడుతోందని విమర్శలు గుప్పించారు. వయనాడ్‌లో ఈ

2

## వరదల్లో చిక్కుకున్న బస్సులు, కార్లు



తొలిఅడుగు, చెన్నై: తమిళనాడు, పుదుచ్చేరి సమీపంలో ఆదివారం తీరాన్ని తాకిన ఫెంగల్ తుఫాన్ వాటిపై తీవ్ర ప్రభావం చూపింది. భారీ వర్షాలు, వరదలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. తమిళనాడులోని కృష్ణగిరి

2

## కేసీఆర్ జోలికి వస్తే తాటతీస్తాం



తొలిఅడుగు, హైదరాబాద్ : తమ పార్టీ శ్రేణులపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మొక్క అని రేవంత్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

2

## 213 నూతన అంబులెన్సులు ప్రారంభం



తొలిఅడుగు, హైదరాబాద్ : వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. ఆరోగ్య ఉత్సవాలను ఇవాళ(సోమవారం) సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 213 నూతన అంబులెన్సులను ప్రారంభించారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 108 కోసం 136, 102 కోసం77 అంబులెన్స్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వేలాదిగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేశామని గుర్తుచేశారు. వైద్యాఆరోగ్య శాఖలో 7,750 మందిని నియమించామని చెప్పారు. మరో 6,496 ఖాళీల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమన్నారు. 16 నర్సింగ్ కాలేజ్‌లను

2

## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో వివాదం.. 100 మందికిపైగా మృతి!



2

మంగళవారం
03 - 12 - 2024
హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం:

**– మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్:**

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 02 : కడ్తాల్ మండల కేంద్రంలో భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 51 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్మాణం కాబోతున్న భవనము భవన ఆవరణలో భగత్ సింగ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని 51 వేల రూపాయలను మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ట్రస్ట్ చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా కమిటీ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రొళ్ళ రాఘవేందర్, కానుగుల లక్ష్మయ్య, సత్యం, శివ, మహేందర్, జంగయ్య, వెంకటేష్, శ్రీను, మురళి, శంకరయ్య, మహేష్, నరసింహ, మహేష్ నాయకులు డైరెక్టర్ లాయక్ ఆలీ



మంగళపల్లి నరసింహ మధు జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు దేశానికి ఆదర్శం :

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,
- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్
- పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్



తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 02 : కడ్తల్ మండల పరిధిలో దళిత బంధు పథకం దేశానికి ఆదర్శమని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన ఎక్వేరి శివ దళిత బంధు ద్వారా వచ్చిన 10 లక్షల ఆర్థిక సహాయంతో సిరి టెంట్ హౌస్, సిరి చికెన్ సెంటర్ పేరిట వ్యాపారం ప్రారంభించడం జరిగింది. ఈ వ్యాపారాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలబడిందని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డదారులు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేని రేవంత్ సర్కార్ అబద్దాలతో పూట గడిపేస్తుందని తెలిపారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి నోరు విప్పితే కేసీఆర్ జపం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ జపం మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని రేవంత్ సర్కార్ ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం చేసేలా కనపడతలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ గణేష్ శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ మహేందర్ గౌడ్ చందు చెన్నయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ . శ్రీనివాస్ యాదవ్:

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 02 : తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ శ్రీశైలం గౌడ్ తండ్రి తిరుమణి వెంకయ్య గౌడ్ నిన్న రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకొని సోమవారం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉదయం వారి మృతదేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. చంద్రధన గ్రామానికి చెందిన నిధురం యాదయ్య కుమారుడు చరణ్ ఆదివారం ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. మృతదేహానికి పూలమాల వేసి చరణ్ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వెల్జాల్ గ్రామానికి చెందిన గౌస్ అనారోగ్యంతో మృతిచెందాడు. గౌస్ మృతదేహానికి పూలమాల వేసి ఆయన మృతికి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## కేశని సత్యమ్మ కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చేయూత:

**– మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలసి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ అందజేత**

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 02 : కడ్తాల మండల కేంద్రంలో కేశని సత్యమ్మ కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ . 5, వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతులు మీదుగా అందజేసినట్లు వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా కేశని సత్యమ్మ మృతి చెందారని ఆమె ఇంటికి వెళ్లి సత్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్యమ్మ



కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, మంగలపల్లి నరసింహ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యాదయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు మెంబర్ మహేష్, గ్రామస్తులు దశరథం, జంగయ్య, వెంకటేష్, శ్రీను, శ్రీరామ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేయుత:

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 02 : కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మీగడి అంజయ్య సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి అంజయ్య ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంజయ్య మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంజయ్య కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నూటయాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు మంగళపల్లి నరసింహ శ్రీను వెంకటయ్య నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ గా యట గీత నర్సింహ ప్రమాణ స్వీకారానిలో తరలి రండి

**– ఆమనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్**

తొలి అడుగు, అమన గల్ మండల్ డిసెంబర్ 2: అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యట గీత నర్సింహా ప్రమాణ స్వీకారం 4న బుధవారం ఉదయం 9:15 గంటలకు శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారని సోమవారం అమనగల్లు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో జగన్ తెలిపారు. యట గీత నరసింహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్ల వంశీ చంద్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని తెలిపారు. కావున కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నేతలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపుల మానేయ, మాజీ మండల అధ్యక్షుడు రాములు, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, ఐ ఎన్ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ వాస్పుల శ్రీశైలం,కాలే




మాలయ్య,విజయ్,ఖాదర్,బాబా, సురేష్,మహేష్,పులికంటి మేసయ్య, పరిద్, రాజు,శ్రీకాంత్,హరిలాల్, కరిమ్,ప్రసాద్,శ్రీను తదితరులు ఉన్నారు.

# సిఎమ్ఆర్ఎఫ్ తో నిరుపేదలకు మేలు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 2 : సిఎమ్ఆర్ఎఫ్ తో నిరుపేదలకు మేలు జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ అన్నారు.. ఈరోజు కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో పుట్ట మల్లేశం యాదవ్ అనే లబ్ధిదారుడికి 37500 రూపాయల సిఎమ్ఆర్ఎఫ్ చెక్ ను అందజేసిన అనంతరం నూనె కుమార్ మాట్లాడుతూ నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు అనారోగ్యంతో బాధలో ఉండి, ఆర్థిక పరిస్థితి బాగా లేని వారికి ఈ సిఎమ్ఆర్ఎఫ్ ఆపద్బంధులాగా ఉపయోగపడుతుందని అన్నారు.

ఇట్టి అవకాశాన్ని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిరుపేద కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆపదలో ఆదుకొని ఆర్థికంగా లబ్ధి చేకూరెందుకు ఈ నిధులు మంజూరుకు వచ్చేసిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారికి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గారికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు..




ఈ కార్యక్రమంలో బారాస యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, నాయకులు పుట్ట చంద్రం, బసవరాజు నవీన్ చందు, పబ్బోజు శ్రీధర్, చిక్కుడు సాయికిరణ్, తిరుపతి సాయి ముదిరాజ్, గాధగోని రాకేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులుకి పవర్ బ్యాంకు గిఫ్టు

**– రాధాకృష్ణ ఎలక్ట్రికల్ షాప్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 2 : సిద్దిపేట జిల్లా సిద్దిపేట టౌన్ ఈరోజు సిద్దిపేట టౌన్ లో పలు కాలనీలలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏటి ఆంజనేయులు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేయాలని కోరారు ప్రచారంలో భాగంగా సిద్దిపేట లో గల రాధాకృష్ణ ఎలక్ట్రికల్ షాపు ఓనర్ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులు గారికి పవర్ బ్యాంకు గిఫ్ట్ గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

# అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యునికి సన్మానం

**– ఐ ఎన్ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్**

తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 2: అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కి కొత్తగా ఎన్నుకోబడిన చైర్మన్ యాట గీత నరసింహ కు మరియు సభ్యులుగా ఎన్నుకోబడ్డ పసుపుల శ్రీశైలంని రంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అమంగల్ వ్యవసాయ మార్కెట్ మన చుట్టుపక్కల గ్రామాల్లో పెద్ద మార్కెట్ నాలుగు మండలాలకు ఒకటే మార్కెట్ ఈ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని వారిని కోరినారు ఈ కార్యక్రమంలో అమంగల్ మండల్ అధ్యక్షులు జగన్ మానయ్య రహీం సురేష్ రఫీ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ఎన్.టి.పి.సి హెల్ప్ఏజ్ ఇండియా ఎయిడ్స్ డే సందర్భంగా వెన్నలపాలెం లో అవగాహన సదస్సు




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 2 : పరవాడ మండలంలో వెన్నెల పాలెం, సోమునాయుడుపాలెం రావాడ గ్రామాలలో ఎయిడ్స్ డే డిసెంబర్ 1 వ తేదీ జరుపుకోవడం జరిగింది. %చీూజ% సింహాద్రి మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ డాక్టర్ ఎయిడ్స్ ఏవిధము గా వస్తుంది దాని నివారణ మార్గాలు డాక్టర్ డి.ప్రశాంత్ ప్రణీత్ కుమార్ తెలియజేశారు. ఏన్టీపీసీ సింహాద్రి వారు సామాజిక భాధ్యత కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న అతున్యాతం మైన మరియు ఎంతో విలువలు తో కూడిన పూర్తిగా ఉచిత వైద్య సేవలు ( మొబైల్ వెన్ సర్వీస్) ద్వారా ప్రతీ వారం అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లో ఎన్. టి.పి.సి సింహాద్రి వారి సహకారం తో హెల్పజ్ ఇండియా వారి ద్వారా గత నాలుగు ( 2020 -2024 ) సంత్సరాలు గా ఎన్. టి.పి.సి సింహాద్రి చుట్టూ ప్రక్కల గల గ్రామీణ పరిసరప్రాంతాలలో ఉన్న మొత్తము 29 గ్రామము ల్లో పూర్తిగా ఉచిత వైద్య సేవలు ( మొబైల్ వెన్ సర్వీస్) ప్రతీ వారం పేద , మధ్య తరగతి, వెనకబడిన మరియు ఆర్థికం గాను సామాజికం గాను, ఒంటరి గా , నిర్లక్ష్యమ్ కాబడిన వయోర్థులులకు అన్ని వర్గాలు వారికీ బి.పి, మధుమేహం , కీళ్ల నొప్పులు , గ్యాస్ట్రిక్ , థైరోడ్, మూర్ఛ , శర్మ వ్యాధిలకు మరియు అనేక ఇతర సాధారణ వైద్య సేవలును ఈ యొక్క మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ ద్వారా అందిచటం జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యముగా మంచము ఉండి కనీస వైద్యం అందక నడవలేని వారికీ ఇంటి వద్దకు వచ్చి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితము గా ఇవ్వటం జరుగుతుంది. ముఖ్యముగా ప్రజలకు ఇతర వ్యాధిల పట్టాల అవగాహనా క్యారియక్రమములు నిర్వహించటం జరుగుతుంది. ఆయా గ్రామము ల్లో ఉన్న సర్పంచులు , గ్రామా పెద్దలు వార్డ్ మెంబెర్స్ , సంఘపెద్దలు ఎన్.స్టీ.పీ.సీ వారు అందిస్తున్న వైద్య సేవలుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్.స్టీ.పీ.సీ సింహాద్రి వారి వైద్య సేవలును ఎప్పటిలా కొనసాగించవలసినదిగా కోరుకుంటున్నాం అని,ఈ యొక్క కార్యక్రమంలో వెన్నెల పాలెం వైస్ ప్రెసిడెంట్ వెన్నెల సన్యాసి రావు, పైల సన్యాసి రావు మాజీ ఎంపీటీసీ, పి.వి. నర్సింహా రావు , జెనసేన కమ్యూనిటీ లీడర్, వెన్నెల ఈశ్వర్ రావు , వార్డ్ మెంబెర్ మరియు గ్రామ పెద్దలు బి. నాయుడు, పి.ప్రసాద్ మొబైల్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 2 భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగుతున్నాయని, ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది.

లిఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నూతన విద్య విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి ప్రభుత్వ విద్యారంగానికి సమానంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యారంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ డబ్బులు ఉన్నవారికి ఒక రకమైన పాఠశాలల్లో, డబ్బులు లేని వారికి ఇంకో రకమైన పాఠశాలలో విద్య అందే విధంగా చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే దేశంలో 60 శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది ఇప్పుడు ఈ నూతన విద్యా విధానంలోకి అమల్లోకి వస్తే అది 30 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. పెద్ద పెద్ద యూనివర్సిటీలలో చదువుకొని దేశంలో విద్యారంగం పైన అలాగే ఇతర సమస్యలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి మేధావులపైన అక్రమంగా కేసులు బనాయిస్తూ వాటిని కనీసం నిరూపించకుండా సంవత్సరాలుగా వారిని జైల్లల్లో ఉంచుతున్నారు. ఇంకా ఇదే కాకుండా ఇతర విద్యారంగ సమస్యల పైన ఈ మహాసభలో చర్చించి రాబోవు రోజుల్లో నిర్వహించబోయే ఉద్యమ కార్యచరణని రూపొందించడం కోసం ఈ మహాసభ వేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమంత్, ప్రకాష్, నరేష్, ప్రసాద్, జీవన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బాగా పండిన అరటి పండ్లు పడేస్తున్నారా..? మీరు ఆరోగ్యాన్ని కోల్పోతున్నట్లే..! తెలిస్తే ఆశ్చర్యపోతారు..



అరటి పండును ఇష్టపడని వారంటూ ఉండరు. పైగా ఇది సీజన్‌తో సంబంధం లేకుండా, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ధరలో లభిస్తుంది. అంతేకాదు. అరటి పండు ఆరోగ్య పరంగా కూడా ఔషధ గని అంటారు. అయితే, అరటి పండు బాగా పండినప్పుడు చాలా మంది దానిని తినడానికి ఇష్టపడరు..కానీ, బాగా పండిన అరటి పండు వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మాత్రం అస్సలు వదిలిపెట్టరని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

బాగా పండిన అరటి పండులో టన్నుల కొద్దీ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా..? శరీరానికి సరైన జీవక్రియలను నిర్వహించడానికి ఎంతగానో సహాయపడుతుంది. సులభంగా జీర్ణం అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీని దూరం చేస్తుంది. విరేచనాలు తగ్గుతాయి.

సాధారణంగా పండిన అరటి పండ్లతో పోలిస్తే బాగా పండిన అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉన్న కారణాన, కణ నష్టాన్ని నిరోధిస్తుంది. అంతర్గత డ్యామేజీలు, ఫ్రీ రాడికల్స్ వలన కలిగే కణాల నష్టాన్ని తగ్గించడానికి బాగా పండిన అరటి పండు ఉపయోగపడుతుంది. అరటి పండ్లు అల్సర్స్ సమస్యతో బాధపడుతున్న వారికి, అత్యంత లాభదాయకమైన పండుగా ఉంటుంది. అల్సర్ సమస్యతో ఉన్న వ్యక్తి నిస్సంకోచంగా ఈ పండిన అరటి పండును తీసుకొనవచ్చు. అలాగే, పండిన అరటి పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. మరియు సోడియం నిక్షేపాలు తక్కువగా ఉంటాయి. ఇది మీ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి మేలు చేస్తుంది. ఒక మోస్తరుగా పండిన అరటి పండ్ల కన్నా బాగా పండిన అరటి పండ్లలోనే పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బాగా పండిన అరటి పండ్లను తింటేనే శక్తి బాగా లభిస్తుంది. దీంతో అలసిపోకుండా పనిచేయవచ్చు. పండిన అరటి పండ్లలో ఐరన్ అధికంగా ఉన్న కారణాన అనీమియా సమస్యను నివారిస్తుంది. పండిన అరటి పండ్లను తినడం వల్ల మీ రక్త స్థాయిలను సహజ సిద్దంగా పెంచడానికి సహాయపడుతుంది. బాగా పండిన అరటి పండ్లను తింటే శక్తి బాగా లభిస్తుంది. ఉత్సాహం వస్తుంది. నీరసం, నిస్సత్తువ తగ్గిపోతాయి. ఉత్సాహంగా పనిచేస్తారు.

## రోజూ యాలకుల వాటర్ తాగితే అందం పెరుగుతుందా..? సీక్రెట్ ఏంటో తెలిస్తే షాకే..

యాలకులు.. ప్రతి వంటింట్లో తప్పనిసరిగా ఉండే సుగంధ ద్రవ్యాలలో ఇది కూడా ఒకటి. వంటలకు రుచిని, సువాసన పెంచడానికి యాలకులు వాడుతుంటారు. మంసాహార వంటలతో పాటుగా స్వీట్లలలో తప్పనిసరిగా యాలకులు వాడుతుంటారు. కొంతమంది యాలకులతో కమ్మటి టీ తయారు చేసుకుంటారు. యాలకులతో చేసిన టీ తాగడం వల్ల.. ఒత్తిడి తగ్గి.. మైండ్ రిలాక్స్ అవుతుందని చాలా మంది చాయ్ ప్రేమికులు భావిస్తారు. అయితే, రోజూ యాలకుల వాటర్ తాగితే మీ అందం రెట్టింపు అవుతుందని మీకు తెలుసా..? అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. అందం పెంచుకోవడానికి చాలా మంది ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కానీ.. యాలకుల వాటర్ తాగితే అందం పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాలకుల వాటర్ చర్మంపై అద్భుతంగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మాన్ని లోపలి నుంచి పోషించడానికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుందని అంటున్నారు. యాలకుల నీరు తయారీ కోసం 2 నుండి 3 పచ్చి యాలకులను బాగా పొడి చేసి ఓ లీటర్ నీటిలో కలపాలి. ఈ నీటిని 10 నుండి 15 నిమిషాల పాటు స్టౌవ్ మీద పెట్టి బాగా మరిగించాలి. ఈ నీరు లేత గోధుమ రంగులోకి మారే వరకు మరిగించాలి. తర్వాత వడకట్టి అందులో అవసరమైతే కొన్ని చుక్కల నిమ్మరసం కలుపుకుని తాగేయాలి. ఇలా యాలకులతో మరిగించిన నీరు మన శరీరానికి ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. తరచూ ఇలా యాలకుల నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీని వల్ల చర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. యాలకులలో యాంటీఆక్సిడెంట్లు, బాక్టీరియా నిరోధక లక్షణాలు ఉన్నాయి. అవి చర్మంపై ఏర్పడే మొటిమలను



తగ్గిస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా సహాయపడతాయి. ప్రతిరోజూ యాలకుల నీరు తాగడం వల్ల శరీరానికి లోపలి నుండి పోషణ లభిస్తుంది. దీని వల్ల కాంతివంతమైన, మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. యాలకుల నీరు శరీరంలోని విష పదార్థాలను బాగా తగ్గిస్తుంది. జీర్ణక్రియను కూడా ప్రోత్సహించడం వల్ల మీ కడుపు శుభ్రపడుతుంది. శరీరంలో విష పదార్థాలు తొలగిపోవడం వల్ల మీకు ప్రకాశవంతమైన రూపం వస్తుంది. చర్మాన్ని లోపలి నుండి తేమగా ఉంచుతుంది. చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ముఖంలోని మొటిమలు, ముడతలు తగ్గి యవ్వనంగా కనిపించడానికి యాలకుల నీరు సహాయపడుతుంది. నోటి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఏలకుల నీరు మీ నోటిలోని విష పదార్థాలను, బాక్టీరియాలను తొలగిస్తుంది. దీని వల్ల నోటి దుర్వాసన పోతుంది.


## తలస్నానం చేసేటప్పుడు ఈ చిట్కాలు పాటిస్తే జుట్టు రాలదు..!

తొలిఅడుగు, ఆరోగ్యం : ప్రస్తుతం చాలా మంది జుట్టు రాలే సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అన్ని వయసు వారిలో జుట్టు సమస్యలు సాధారణంగా మారాయి. కానీ ఈ సమస్యను తగ్గించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. షాంపూలను, నూనెలను తరచుగా మారుస్తుంటారు. ఇవన్నీ వాడిన తర్వాత కూడా హెయిర్ అస్సలు తగ్గదు. అందులోనూ కెమికల్ ఆధారిత ఉత్పత్తులు వాడితే జుట్టు మరింత దెబ్బతింటుంది. అలాగే జుట్టు కూడా విపరీతంగా రాలుతుంది. అయితే మీరు కొన్ని ఇంటి చిట్కాలను ఫాలో అయితే మాత్రం జుట్టు అస్సలు రాలదు అంటున్నారు నిపుణులు. దాంతో పాటుగా మీ జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుంది. ఇందుకోసం ఏం చేయాలో ఇక్కడ



తెలుసుకుందాం.. జుట్టు రాలడం సమస్య నుండి బయటపడాలంటే, జుట్టు ఆరోగ్యంగా, పొడవుగా పెరగాలంటే తలస్నానం చేసే విషయంలో కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. జుట్టు, స్కాల్ప్ నుండి సహజ నూనెలను తొలగించకుండా ఉండటానికి సల్ఫేట్ లేని షాంపూని ఉపయోగించి మీ జుట్టును వాష్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. రోజూ తలస్నానం చేయడం వల్ల తల పొడిబారుతుంది. దీని వల్ల స్కాల్ప్ లోని సహజసిద్ధమైన ఆయిల్ నాశనమై జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. దీనిని నివారించాలంటే వారానికి 2-3 సార్లు తల స్నానం చేస్తే సరిపోతుంది. తలస్నానం చేసేటప్పుడు చాలా వేడి నీళ్లతో స్నానం చేయకూడదు. ఇది జుట్టు రాలడానికి కారణం కావచ్చు. తలస్నానం చేసేటప్పుడు జుట్టును పూర్తిగా శుభ్రం చేసుకోకపోతే షాంపూలోని రసాయనాలు అలాగే ఉండి జుట్టుకు హాని కలిగిస్తాయి. జుట్టు రాలడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణం కావచ్చు.

## గంట నడిస్తే ఆరు గంటల ఆయుష్షు!



వ్యాయామం చేయడం అన్నది మెరుగైన జీవితానికి, దీర్ఘాయుష్షుకి దోహదం చేస్తుందన్నది చాలాకాలం నుంచీ తెలిసిన విషయమే. అయితే ఎంత వ్యాయామం చేస్తే ఎంత మేరకు ఉపయోగపడుతుంది అన్న విషయం మీద ఆస్ట్రేలియాలోని గ్రిఫిత్ యూనివర్సిటీలో ఓ పరిశోధన జరిగింది. దీని ప్రకారం ఒక వ్యక్తి క్రమబద్ధంగా వర్కవుట్లు చేయడం వల్ల, అవేమీ చేయని వారితో పోలిస్తే 11 సంవత్సరాలు ఎక్కువ ఆయుష్షుని పొందవచ్చని తేలింది. అంతేకాదు, ఒక గంట నడక అన్నది ఆరు గంటల జీవితకాలాన్ని పెంచుతుందనీ అంచనా వేశారు ఇక్కడి పరిశోధకులు. యాక్సెలోమెట్రీ అనే ప్రత్యేక పద్ధతి ద్వారా ఈ విషయాలను లెక్కగట్టారు. 40 ఏండ్లు దాటిన వారు కూడా రోజుకు మూడు గంటల నడకకు సమానమైన వ్యాయామం చేయడం ద్వారా దాదాపు 5 సంవత్సరాల జీవితాన్ని పెంచుకోవచ్చంటున్నారు. అంటే నడకతో పాటు, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ ఇతర వర్కవుట్లు, మెట్లు ఎక్కడం చివరికి డ్యాన్స్ చేయడం ఇలా శరీరాన్ని కదిల్చే ఏ పని అయినా దీని కిందకి తీసుకోవచ్చు. కదలకుండా కూర్చోవడం కాకుండా శరీరాన్ని ఏదో ఒక రీతిలో కదపడం అన్నది షుగర్, బీపీ, క్యాన్సర్, గుండెజబ్బుల్లాంటి అనేక రోగాలను నియంత్రణలో ఉంచేందుకు సాయపడుతుందని వీళ్లు తేల్చారు. అలాగే వ్యాయామం చేయని వారితో పోలిస్తే చేసే వారిలో త్వరగా చనిపోయే ప్రమాదం 73 శాతం తక్కువ ఉందట.

## టాన్సిల్స్ ఉంటే ఆపరేషన్ తప్పనిసరా?



మా బాబు వయసు ఆరేండ్లు. గత సంవత్సరం రెండుసార్లు గొంతు ఇన్‌ఫెక్షన్ అయింది. డాక్టర్‌ని సంప్రదిస్తే త్వరగానే కోలుకున్నాడు. అయితే, తెలిసినవాళ్లు ఇలా పిల్లాడు టాన్సిల్స్‌తో బాధపడుతుంటే.. ఆపరేషన్ చేయిస్తే మంచిది అంటున్నారు. ఇన్‌ఫెక్షన్స్ రాకుండా ఉంటాయని చెబుతున్నారు! మా బిడ్డకు ఆపరేషన్ చేయించడం అవసరం ఉందంటారా?ప్రతి మనిషిలోనూ టాన్సిల్స్ ఉంటాయి. ఇవి గొంతు లోపలి భాగంలో ఇరువైపులా ఉంటాయి. టాన్సిల్స్ మన శరీరంలోకి వచ్చే సూక్ష్మక్రిములను నియంత్రించడానికి ఒక ఫిల్టర్‌లా పనిచేస్తుంటాయి. కానీ, కొన్నిసార్లు టాన్సిల్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. ఈ టాన్సిలైటిస్ ఇన్‌ఫెక్షన్ కారణంగా గొంతునొప్పి విపరీతంగా ఉంటుంది. జ్వరం తీవ్రంగా వస్తుంది. అంతమాత్రాన కంగారుపడాల్సిన అవసరం లేదు. మూడేండ్ల నుంచి ఎనిమిదేండ్ల పిల్లల్లో టాన్సిల్స్ పెద్దసైజులో ఉంటాయి. అలా ఉండటం సాధారణమే! అవి పెద్దగా ఉన్నంత మాత్రాన ఆపరేషన్ చేయించాల్సిన అవసరం లేదు. పదేపదే టాన్సిల్స్ ఇన్‌ఫెక్ట్ అయి, తరచూ జ్వరానికి గురై ఇబ్బందిపడుతుంటే.. శస్త్రచికిత్స గురించి ఆలోచించాలి. మీ బాబు విషయంలో గతేడాది రెండుసార్లు ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యాడని తెలిపారు. కోలుకున్నాడని కూడా పేర్కొన్నారు. కాబట్టి మీ బిడ్డ విషయంలో ఆపరేషన్ అవసరం లేదని నా అభిప్రాయం. మరోసారి పీడియాట్రీషియన్‌ను సంప్రదించండి. అవసరమైతే ఈఎన్‌టీ వైద్యుడి సలహా తీసుకోండి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక




తొలిఅడుగు, సినిమా :టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ సంక్రాంతికి వస్తున్నాం . అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 3గా రాబోతుంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు ప్రోమో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో టైంపై

## వెంకటేశ్-ఐశ్వర్యరాజేశ్ గోదారి గట్టుపై సందడి చేసే టైం ఫిక్స్

క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ సాంగ్‌ను రేపు ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. రమణ గోగుల, మధు ప్రియ పాడిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశాడు. ఈ పాట సినిమాకు హైలెట్ కాబోతుందని ఐశ్వర్యరాజేశ్-వెంకీ కాంబో లుక్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే ఈ సినిమాలో వెంకటేశ్ -మీనాక్షి చౌదరి కాంబోలో వచ్చే ఓ పాటను డెహ్రాడూన్, ముస్సోరి, రిషికేశ్ లాంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోని అందమైన లొకేషన్లలో చిత్రీకరిస్తున్నట్టు తెలియజేస్తూ ఓ వీడియో కూడా విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు


## 'పుష్ప 2' ప్రీ రిలీజ్ ఈవెంట్?.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు






తొలిఅడుగు, సినిమా : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2 ది రూల్ మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల కాకుండానే పలు రికార్డులను ఈజీగా బ్రేక్ చేస్తోంది. ఇప్పటికే ప్రీ సేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా, అందులో ఈ మూవీ టికెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడవుతున్నాయి. అయితే ఈ మూవీ రిలీజ్?కు కౌంట్?డౌన్ దగ్గర పడుతుండటంతో 'పుష్ప2' టీమ్ తమ ప్రమోషనల్ ఈవెంట్స్?ను ఫాస్ట్?గా చేస్తోంది. ఇప్పటికే ముంబయి, కొచ్చి అభిమానులను పలకరించిన మూవీ టీమ్, సోమవారం హైదరాబాద్‌లో ఓ భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనుంది. యూసుఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకను నిర్వహించనుండగా.. ఈ వేడుకకు అభిమానులు భారీ ఎత్తున రానుండడంతో భద్రత దృష్ట్యా హైదరాబాద్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు సాయంత్రం నాలుగు గంటల నుంచే ట్రాఫిక్ ఆంక్షలు మొదలవుతాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ప్రకటించారు. దాదాపు ఎనిమిది వేల మందికి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి పాస్‌లు జారీ చేయడంతో 300 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. అలాగే వాహనాలు పార్కింగ్ కోసం మూడు చోట్ల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మీదుగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియానికి వెళ్లే వాహనాలను కృష్ణానగర్ జంక్షన్ మీదుగా పంజాగుట్ట వైపు మళ్లించనున్నారు. అలాగే మైత్రివనం మీదుగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మాదాపూర్ వైపు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడలోని కృష్ణానగర్ జంక్షన్ మీదుగా మళ్లిస్తారు. అలాగే మైత్రివనం నుంచి బోరబండ వెళ్లే వాహనాలు కృష్ణకాంత్ పార్క్ మీద మోతి నగర్ వైపు మళ్లిస్తారు. ప్రతీ ఒక్కరూ కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అధికారులు తెలిపారు.

## ఆమె స్టెప్ వేస్తే.. థియేటర్ అయిన, ఆడిటోరియమ్ అయిన దద్దరిల్లిపోవాల్సిందే..



తొలిఅడుగు, సినిమా : పాట ఏదైనా ఆరేళ్ల కుర్రాడి నుంచి అరవైయేళ్ల పెద్దాయన వరకూ కిక్ ఎక్కాల్సిందే! దక్షిణాది చలన చిత్ర పరిశ్రమలో సిల్క్ స్మితకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 1980-1990ల సమయంలో ఆమె ఓ సంచలనం. అప్పట్లో ఐటెమ్ సాంగ్స్ స్పెషలిస్ట్. సినిమాలో ఆమె పాట ఉంది అంటే ఆ హుషారే వేరు. డిసెంబర్ 2న ఆమె జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకాలను నెమరువేసుకుందా. సిల్క్‌స్మిత 1960 డిసెంబర్ 2న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని కొవ్వాలి అనే పల్లెటూరిలో పుట్టిన స్మిత అసలు పేరు విజయలక్ష్మి వడ్లపాటి.


తన తల్లిదండ్రులు చదివించుకోలేని పరిస్థితిలో నాలుగో తరగతిలోనే చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టింది. సినిమాలపై ఇంట్రెస్ట్ ఉండడంతో చెన్నై ట్రైన్ ఎక్కేసింది. తొలుత మేకప్ ఆర్టిస్ట్‌గా తన సినీ కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత సినిమాల్లో సపోర్టు క్యారెక్టర్స్ చేసుకుంటున్న తరుణంలో 1979లో 'వండిచక్రం' సినిమాలో అవకాశం అందుకుంది. అక్కడి నుంచి ఆమె కెరీర్ మలుపు తిరిగింది. ఇందులో బార్ డ్యాన్సర్‌గా గ్లామర్ పాత్ర పోషించి ఓవర్‌నైట్ స్టార్ అయింది. అయితే సినిమాలో ఆమెకు దక్కిన వ్యాంప్ పాత్రలు ఆమెకు నచ్చేవి కాదని చెబుతుండేది. అలాగ డాన్సర్‌గా చేస్తూనే... పలు చిత్రాల్లో నటిగానూ చేసింది. సీతాకోక చిలుక తెలుగులో ఆమె నటించిన తొలి చిత్రం. ఇందులో శరత్‌బాబు భార్య పాత్ర పోషించింది. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్, అక్కినేని నాగార్జున, మమ్ముట్టి, సుమన్ వంటి సూపర్‌స్టార్‌లతో కలిసి తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో 450కి పైగా సినిమాల్లో నటించారు. అయితే సిల్క్ స్మిత జీవితం తెరపై కనిపించినంత రంగులమయం కాదని ఎప్పుడూ ఆవేదన వ్యక్తం చేస్తూండేవారు. నిజానికి మంచి ఆర్టిస్ట్ కావాలన్న ఆమె కోరిక అందుకోసమే సినిమాల్లోకి వచ్చారు. అయితే తమిళంలో వచ్చిన 'వండిచక్రం' సినిమాలో సిల్క్ స్మిత బార్ డ్యాన్సర్‌గా నటించడం, మంచి గుర్తింపు రావడంతో దర్శకనిర్మాతలు అలాంటి పాత్రలకే పరిమితం చేశారు. తనదైన శైలి డాన్స్‌లతో డాన్సింగ్ క్వీన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అప్పుడప్పుడు సహాయనటి పాత్రలు కూడా పోషించారు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన స్మిత అర్థాంతరంగా తనువు చాలించింది. వ్యక్తిగత జీవితంలో ఎదురైన పలు సమస్యలతో ఆమె 1996 సెప్టెంబర్ 23న చెన్నైలోని ఓ హోటల్ రూమ్‌లో అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. అయితే ఆమె మరణ వార్త విని బాధపడిన వారు ఎంతమంది ఉన్నారో.. ఆమె లేదని సంతోషించిన వారు సైతం కూడా ఉన్నారు. ఎందుకంటే నటిగా ఆమె తీసుకునే ధైర్యమైన నిర్ణయాలు, వాటితో స్మితకు వచ్చిన పేరును చూసి చాలామంది అసూయపడేవారు. అయితే పరిశ్రమలో అంతటి పేరు తెచ్చుకున్న ఆమె జీవిత కథ తెలిసిన వారు మాత్రం కన్నీరు పెట్టుకోవాల్సిందే. వ్యక్తిగతంగా ఆమె సున్నిత మనస్కురాలని, తక్కువగా మాట్లాడేదని, చిన్న పిల్లల మనస్తత్వం గలదని సన్నిహితులు చెబుతుంటారు. ఆమె మరణించి 28 ఏళ్లు అవుతున్నా.. సిల్క్ అనే పేరు వినిపిస్తే ఇప్పటికే ప్రేక్షకుల్లో హుషారే. అంతగా ఆమె తెలుగు ప్రేక్షకులపై ప్రభావం చూపించి. ఒక స్టార్ హీరోకు ఉన్న క్రేజ్‌ను సొంతం చేసుకుంది.

క్వీన్ ఆఫ్ సౌత్

సిల్క్‌స్మిత జీవితం ఆధారంగా విద్యాబాలన్ మెయిన్ లీడ్‌లో బాలీవుడ్‌లో 'డర్టీ పిక్చర్' మూవీ తెరకెక్కింది. 2011లో వచ్చిన ఈ చిత్రం రూ. వందకోట్లు వసూళ్లు రాబట్టింది. మరో రెండు భాషల్లో సిల్క్ పేరు మీద సినిమాలు వచ్చాయి కానీ అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం సిల్క్ స్మిత జీవితంపై మరో బయోపిక్ తెరకెక్కబోతుంది. చంద్రిక రవి మెయిన్ లీడ్‌గా 'సిల్క్ స్మిత - ద క్వీన్ ఆఫ్ సౌత్' టైటిల్‌తో ఐదు భాషల్లో ఓ సినిమా తెరకెక్కనుంది.

సెట్ ఆమె క్రేజ్ ఎలా ఉండేదంటే..

చెన్నైలో ఓ స్టూడియోలో సాంగ్ షూటింగ్.. సిల్క్ స్మిత మేకప్‌తో రెడీగా ఉంది. ఓ యాపిల్ తింటుండగా షార్ట్ రెడీ అనగానే సగం తిన్న యాపిల్‌ను అక్కడే పెట్టి వెళ్లిందట. అక్కడే ఉన్న మేకప్ ఆర్టిస్ట్ ఆ యాపిల్‌ను వేలంగా వేయగా 26 వేలకు ఓ వ్యక్తి పాడుకున్నారట. అప్పట్లో ఆమె క్రేజ్ అలా ఉండేదని ఓ సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు.



## భారత్‌కు పాక్ జట్టు వెళ్లాలి.. ఓడించి రావాలి.. షోయబ్ అక్తర్ వ్యాఖ్యలు..!








తొలిఅడుగు డెస్క్ : వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. ఈ వెంట్‌కు టీమిండియాను పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. టోర్నీని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించాలని సూచించింది. ఈ ప్రతిపాదనకు మొదట ససేమిరా అన్నా.. ప్రస్తుతం ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. అయితే, పీసీబీ పలు డిమాండ్లను ఐసీసీ ఎదుట ఉంచింది. ఇందులో ఒకటి భవిష్యత్‌లో భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్ తాము సైతం హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. అయితే, పీసీబీ ప్రతిపాదనపై అక్తర్ స్పందించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వివాదంలో భారత్, ఐసీసీ వైఖరిని తప్పుపట్టాడు. అయితే, భారత్‌కు వెళ్లకూడదన్న ప్రతిపాదనతో ఏకీభవించలేదు. ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నందున ఆదాయంలో ఎక్కువ వాటా ఇవ్వాలన్న పీసీబీ స్టాండ్‌తో ఏకీభవించాడు మాజీ ఫాస్ట్‌బౌలర్. హోస్టింగ్ హక్కులు, ఆదాయం కోసం డబ్బులు చెల్లిస్తున్నందున తాము పరిస్థితిని అర్థం చేసుకున్నామని.. ఇందులో పాక్ వైఖరి సహేతుకమేనని పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించగలిగే.. వారు (భారత జట్టు) రావడానికి ఇష్టపడకపోతే పీసీబీతో ఆదాయాన్ని ఎక్కువ రేటుతో పంచుకోవాలని.. ఇది మంచి పిలుపేనన్నాడు. అయితే, భవిష్యత్తులో జరిగే ఐసీసీ టోర్నీల కోసం పీసీబీ పాకిస్థాన్ జట్టును భారత్‌కు పంపాలని అక్తర్ అభిప్రాయపడ్డాడు. భారత్‌ను సొంత మైదానాల్లోనే ఓడించేలా పాక్ జట్టును తీర్చిదిద్దాలన్నాడు. 'భవిష్యత్తులో భారత్‌లో ఆడే విషయానికి వస్తే, మనం స్నేహ హస్తం చాచి అక్కడికి వెళ్లాలి. భారత్‌కు వెళ్లి అక్కడ వాళ్లను ఓడించాలి. భారత్‌తో ఆడండి.. అక్కడే వారిని ఓడించి తిరిగి రండి' అని పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా.. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పీసీబీ అంగీకారం తెలిపిందని.. ఈ విషయంలో ఒప్పందం జరిగిందని సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయి వేదికగా జరుగుతాయి. అయితే, భారత్ సెమీఫైనల్స్‌కు చేరితే ఒకటి పాక్‌లో, మరొకటి దుబాయిలో జరుగుతాయి. భారత్ ఫైనల్‌కు చేరితే ఫైనల్ సైతం దుబాయిలోనే జరుగుతుంది. ఒకవేళ భారత్ నాకౌట్ దశకు చేకపోతే సెమీఫైనల్స్, ఫైనల్ రెండూ పాక్‌లోనే నిర్వహిస్తారు.

## గంభీర్ తిరుగు ప్రయాణం.. నేడు జట్టుతో కలవనున్న హెడ్‌కోచ్




ఢిల్లీ: టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ తిరిగి భారత జట్టుతో కలవనున్నాడు. పెర్త్ టెస్టు ముగిసిన తర్వాత వ్యక్తిగత కారణాలతో ఢిల్లీకి వెళ్లిన గంభీర్.. సోమవారం ఆస్ట్రేలియాకు తిరుగు ప్రయాణమయ్యాడు. మంగళవారం అతడు జట్టుతో కలిసే అవకాశమున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ గత మంగళవారం (నవంబర్ 27న) స్వదేశానికి తిరిగొచ్చాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఢిల్లీకి వచ్చినట్టు బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. 'గంభీర్ మంగళవారం ఉదయమే వ్యక్తిగత కారణాలతో భారత్‌కు బయలుదేరాడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా జరుగబోయే రెండో టెస్టు కల్లా అతడు జట్టుతో కలుస్తాడు' అని బీసీసీఐ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. అడిలైడ్ టెస్ట్ కంటే ముందు భారత జట్టు ప్రైమ్ మినిస్టర్ లెవన్‌తో రెండు రోజుల మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు గంభీర్ అందుబాటులో ఉండడు. అంతకంటే ముందు ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్ బుధవారం భారత జట్టుకు విందు ఇవ్వనున్నారు.

# రేసు రసవత్తరం డబ్ల్యూటీసీలో మారిన ఫైనల్ సమీకరణాలు

ముంబై: వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2023-25 సైకిల్‌లో టెస్టులు ముగుస్తున్న కొద్దీ ఫైనల్ రేసు మరింత రసవత్తరమవుతోంది. టాప్-2లో నిలిచేందుకు ఏకంగా ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరో 15 టెస్టులు మిగిలున్న ఈ సైకిల్‌లో ఇప్పటి వరకూ ఏ ఒక్క జట్టూ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకోలేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ రాబోయే టెస్టులలో గెలవడం ఆ జట్టుకు కీలకం. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్.. ఫైనల్ బెర్తు కోసం పోటీ పడుతున్నాయి. భారత్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన కివీస్.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను ఓడటం.. పెర్త్ టెస్టులో భారత్ భారీ విజయం, దక్షిణాఫ్రికా.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన నేపథ్యంలో ఫైనల్ సమీకరణాలు మళ్లీ మారాయి.

**భారత్‌కు మంచిదే..**

స్వదేశంలో కివీస్ చేతిలో క్లీన్‌స్వీప్ ఎదుర్కొని ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే ముందు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే భారత్ కచ్చితంగా 4-0తో సిరీస్‌ను గెలవాల్సిన పరిస్థితి. కానీ పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచి రోహిత్ సేన డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మళ్లీ 61.11 శాతంతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. ఈ సైకిల్‌లో మరో 4 మ్యాచ్‌లు ఆడనున్న భారత్.. సిరీస్‌ను 4-1, 3-0తో గెలిచినా.. 2-2తో డ్రా అయినా ఫైనల్ చేరే అవకాశాలున్నాయి. ఆస్ట్రేలియాను 3-0తో ఓడిస్తే భారత్.. 62.28 పాయింట్లతో డబ్ల్యూటీసీని ముగిస్తుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయినా టీమ్‌ఇండియా ఫైనల్ చేరుతుంది. అయితే ఇలా జరగాలంటే శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో గెలవాలి. ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను శ్రీలంక.. 1-0తో గెలిస్తే భారత్ మూడోసారి ఫైనల్ చేరడానికి ఆస్కారముంటుంది.



**రేసులోకి వచ్చిన సఫారీలు..**

డర్బన్ టెస్టులో లంకను చిత్తుచిత్తుగా ఓడించడం దక్షిణాఫ్రికాకు కలిసొచ్చింది. ప్రస్తుతం ఆ జట్టు భారత్ తర్వాత 59.26 శాతం పాయింట్లతో రెండో స్థానాన నిలిచింది. ప్రస్తుత సైకిల్‌లో ఆ జట్టు శ్రీలంకతో మరో టెస్టు, పాకిస్థాన్‌తో రెండు (రెండూ స్వదేశంలోనే) ఆడాల్సి ఉంది. ఈ మూడింటిలో రెండు గెలిస్తే టాప్-2లో (ఆస్ట్రేలియా ఫలితాలపై ఇది ఆధారపడి ఉంటుంది) నిలుస్తుంది. ఒకవేళ భారత్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకుని.. స్వదేశంలో శ్రీలంక, ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తే అప్పుడు టాప్-2 జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశముంది.

**ఆసీస్‌కు సంకట స్థితి..**

పెర్త్ టెస్టు ఓటమి, సఫారీల భారీ గెలుపుతో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు దెబ్బతిన్నాయి. ఈ సైకిల్‌లో కంగారూలు మరో ఆరు మ్యాచ్‌లు (ఇండియాతో 4, శ్రీలంకతో 2) ఆడాల్సి ఉంది. వీటిలో నాలుగు మ్యాచ్‌లు గెలిస్తే ఇతర ఫలితాలతో సంబంధం లేకుండా ఆ జట్టు వరుసగా రెండోసారి ఫైనల్ చేరుతుంది. భారత్‌తో సిరీస్‌ను 3-2తో కోల్పోయినా శ్రీలంకను 2-0తో ఓడిస్తే ఆ జట్టు టాప్-2లో నిలుస్తుంది. కానీ స్పిన్ పిచ్‌లపై లంకేయులను నిలువరించడం అంత తేలిక కాదు.

**లంకకూ ఓ అవకాశం..**

సఫారీలతో తొలి టెస్టు ఓటమి లంక అవకాశాలను దెబ్బతీసినా వాళ్లకింకా తలుపులు మూసుకుపోలేదు. ఆ జట్టు మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా అందులో రెండు సొంతగడ్డపై ఆడేవే. స్వదేశంలో 1-0తో ఆసీస్‌ను నిలువరించినా ఫైనల్ రేసులో ఉండటానికి చాన్స్ ఉంది.